LVPEI
So that all may see

# వార్తలు @

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జనవరి 2020

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో ఎల్విపిఇఐ 4వ తృతీయశ్రేణి కేంద్రం 'డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ప్రాంగణం' శంఖుస్థాపన ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేసారు.






తెలంగాణ సిద్ధిపేటలోని ఎల్విపిఇఐ 20వ ద్వితీయశ్రేణి కేంద్రం 'కృష్ణ సింధూర ఐ సెంటర్'లో 2019 డిసెంబర్ 23వ తేదీనుంచి ఔట్‌పేషంట్ సేవలు ప్రారంభించబడ్డాయి. హెటెరో ఫౌండేషన్ మద్ధతునిస్తున్న ఈ కేంద్రంలో ఇప్పటివరకూ 200కు పైగా రోగులను పరీక్షించారు.

నేత్ర సంరక్షణా సంస్థల ప్రమాణాలను అందుకున్నందుకు ఎల్విపిఇఐ విజయవాడ ప్రాంగణం నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ & హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఎబిహెచ్) నుంచి గుర్తింపు పొందింది. దీనితో హైదరాబాద్, భుబనేశ్వర్, విశాఖపట్టణం మరియు విజయవాడలలోని ఎల్విపిఇఐ నాలుగు ప్రాంగణాలూ ఎన్ఎబిహెచ్ గుర్తింపుని పొందాయి.



స్టాండర్డ్ ఛార్టర్డ్ – ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ 6వ విద్యా దినోత్సవంలో నేత్ర సంరక్షణ వివిధ రంగాలలోని 271 ట్రెయినీలకు గ్రాడ్యుయేషన్ పట్టాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి నేషనల్ అస్సెస్మెంట్ & అక్రెడిటేషన్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ చౌహాన్ ముఖ్య అతిథి.




ఎంతో ప్రాచుర్యం పొందిన దృష్టి సమస్యలున్న వ్యక్తుల 22వ సమీకృత సరదా శిబిరంలో 470 మంది పాల్గొన్నారు. అన్వేషణ మరియు ప్రతిస్పందనల ద్వారా నేర్చుకోవడానికి వారికి ఇది ఒక అద్భుతమైన అవకాశం.

అమెరికా కాలిఫోర్నియాలోని యుసిఎల్ఎ ఆండర్సన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సంస్థ సమగ్ర రోగి సంరక్షణా సేవ వితరణ నమూనాను అర్ధం చేసుకోవడానికి ఎల్విపిఇఐని సందర్శించారు.




## Awareness for the month



మధుమేహం ఉన్నవారిలో, ముఖ్యంగా పనిచేసే వయస్సు వర్గంలో మధుమేహ సంబంధిత రెటినోపతి అంధత్వ ముఖ్య కారణాలలో ఒకటి.

## పురస్కారాలు మరియు గౌరవాలు

టైమ్స్ హెల్త్ సర్వే ఎల్విపిఇఐ హైదరాబాద్ ను ఉత్తమ కంటి ఆసుపత్రిగా శ్రేణీకరించింది.

TIMES HEALTH SURVEY
ALL INDIA LIFESTYLE HOSPITAL & CLINIC RANKING SURVEY 2019

LVPEI Hyderabad Ranking

| | |
|---|---|
| National | No. 1 |
| Regional | No. 1 (South) |
| City | No. 1 |

ఎల్విపిఇఐ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ – అహ్మదాబాద్ మరియు పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సమిష్టిగా ఆరోగ్య ఫలితాలు, పరిశోధన మరియు ఆర్థికతలలో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రాన్ని నెలకొల్పడానికి వెల్కం ట్రస్ట్/డిబిటి ఇండియా అలయెన్స్ క్లినికల్ – పబ్లిక్ హెల్త్ రిసెర్చ్ సెంటర్ 10 కోట్ల సరికొత్త గ్రాంట్ గెలుచుకున్నాయి. ఎల్విపిఇఐ బృందంలో ప్రధాన పరిశోధకులు (పిఐ) డా రాజా నారాయణన్ మరియు కో–పిఐ డా ఆంథోనీ విపిన్ దాస్ కూడా ఉన్నారు.



డా గుళ్ళపల్లి ఎన్ రావుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ చంద్రశేఖర్ రావు ప్రారంభ టీవీ9 నవ నక్షత్ర పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.

ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఉత్పాదన ఓం (ఆర్డర్ ఆఫ్ మాగ్నిట్యూడ్) నాస్కాం టెక్4గుడ్ హెల్త్ కేర్ బహుమతిని గెలుచుకున్నది.

## ఆవిష్కరణ

ఓం ఒక తెలివైన దృష్టి పరీక్షా పరికరం. ఇది దృష్టి అంచనాకొరకు వర్చువల్ రియాలిటీని ఉపయోగిస్తుంది. అంధత్వానికి దారితీసే సాధారణ కంటి సమస్యలలో 60% పైగా గుర్తిస్తుంది. పరిధీయ దృష్టిని కొలిచే హంఫ్రీ విజువల్ ఫీల్డ్ అనలైజర్ కంటే 10 రెట్లు త్వరితం మరియు 20 రెట్లు తక్కువ ధర. వేగంగా దృష్టి అంచనా చేయడానికి ఆరోగ్య సంరక్షణా కార్యకర్తలు (ఉదా: నర్స్ లేదా విజన్ టెక్నీషియన్) దీనిని సులభంగా వాడవచ్చు.

- శీఘ్రమైనది
- తెలివైనది
- సమర్ధవంతమైన ధర
- సులభమైన అనుసంధానం



డా మొహమ్మద్ జావేద్ అలీ: ఫిలిప్పైన్స్ సొసైటీ ఆఫ్ ఆప్తాల్మిక్ ప్లాస్టిక్స్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ మొట్టమొదటి విదేశీ 'గౌరవ జీవితకాల సభ్యుడు'గా ఎన్నుకోబడ్డారు.

డా శుభ్రబ్రత చక్రబర్తి: ది అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ 'ఫెల్లో'గా నియోగితులయ్యారు.

డా తారాప్రసాద్ దాస్: అకాడమీ ఆఫ్ ఏషియా-పసిఫిక్ ప్రొఫెసర్స్ ఆఫ్ ఆప్తల్మాలజీ 'ఫెల్లో'గా నియమించబడ్డారు.

డా దైవ జయరామన్: దృష్టి పునరావాస రంగానికి ఆయన సహకారానికి ది స్పాస్టిక్ సొసైటీ ఆఫ్ తమిళనాడునుంచి 'ఉత్తమ ప్రదర్శన పురస్కారం' అందుకున్నారు.

డా వినీత్ ప్రమోద్ జోషి: కార్నియా సొసైటీ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ కెరకోన్ 2019లో 'ఉత్తమ వీడియో పురస్కారం' మరియు 'ఫ్రీ పేపర్ రన్నర్-అప్ బహుమానం' అందుకున్నారు.

డా స్వాతి కలికి: ఏషియా-పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తల్మాలజీ 'ఆక్యులర్ ఆంకాలజీ మరియు పాథాలజీ' ఉపవిభాగానికి 'సంపాదక వర్గం'లో నియమితులయ్యారు.

విట్రియో-రెటినల్ సొసైటీ ఆఫ్ ఇండియా (విఆర్ఎస్ఐ) సమావేశంలో మన ఫాకల్టీ పొందిన పురస్కారాలు:

డా వివేక్ దవే: ఉత్తమ పోస్టర్ పురస్కారం

డా సుభద్రా జలాలీ: బిజొయానంద పట్నాయక్ వక్తృత్వ పురస్కారం

డా తపస్ రంజన్ పధి: జె ఎం పహ్వా ఉత్తమ ఫ్రీ పేపర్ పురస్కారం (విఆర్ఎస్ఐ 2018 సమావేశంలో సమర్పించిన పేపరుకు)

డా ముదిత్ త్యాగి: 'ఫిబ్రిన్ గ్లూ ఇన్ రెటినల్ డిటాచ్‌మెంట్స్'పై ఆయన కృషికి ఉత్తమ ఇన్నోవేషన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం

## ప్రారంభోత్సవాలు





వెన్ గివింగ్ ఫౌండేషన్ మరియు మిషన్ ఫర్ విజన్ సహకారంతో ఒడిషాలోని గునుపూర్ మరియు తిక్రీ జిల్లాలలో 182 మరియు 183వ దృష్టి కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. తిక్రీ కేంద్రానికి ఉచిత ఆవరణను ఉత్కల్ అల్యుమినా ఇంటర్‌నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అందజేసింది. ప్రస్తుతం 'ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణ వ్యవస్థ' 208 కేంద్రాలకు విస్తరించింది.

## వార్షికోత్సవాలు



తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషా రాష్ట్రాలలోని 22 దృష్టి కేంద్రాలు మరియు 4 ద్వితీయశ్రేణి కేంద్రాలు తమ వార్షికోత్సవాలను జరుపుకున్నాయి. తెలంగాణా నిర్మల్ జిల్లాలోని ఎల్విపిఇఐ మొదటి ద్వితీయశ్రేణి కేంద్రం 22 ఏళ్ళ సేవను పూర్తి చేసింది. జాస్తి వి రమణమ్మ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, హైదరాబాద్ (22వ వార్షికోత్సవం), గుళ్ళపల్లి ప్రతిభా రావ్ ఇంటర్‌నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (21వ వార్షికోత్సవం) మరియు తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ (4వ వార్షికోత్సవం) గుర్తించదగిన ఇతర కేంద్రాలు.

## విద్య



ఎల్విపిఇఐ మొట్టమొదటి ఇండియా పీడియాట్రిక్ గ్లకోమా సొసైటీ కాన్ఫరెన్స్ నిర్వహించింది. బాల్య గ్లకోమా నిర్వహణ మరియు చికిత్సలపై కేంద్రీకరించిన ఈ కాన్ఫరెన్స్‌లో భారతదేశం, సౌదీఅరేబియా మరియు మలేషియాలనుంచి 100కు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.



భుబనేశ్వర్ కాడవెర్ కోర్స్ 4వ ఎడిషన్‌ను ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సహకారంతో నిర్వహించబడింది. సాధారణ ఆక్యులోప్లాస్టిక్ ప్రక్రియలలో ప్రయోగాత్మక శిక్షణా సెషన్లు మరియు నిపుణులతో తీవ్ర వైద్య చర్చలు ఇందులో ముఖ్యాంశాలు.



రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదంతో జోక్యం ప్రక్రియలో తల్లిదండ్రులు సమాన భాగస్వాములు అంశంగా ఒక నిరంతర పునరావాస విద్యా కార్యక్రమాన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మల్టిపుల్ డిసెబిలిటీస్ సహకారంతో నిర్వహించారు.


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాత్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org